క్లుప్తంగా

26 నుంచి నిరసన దీక్షలు



ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశంలో పాల్గొన్న నాయకులు

కందుకూరు: ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీ నుంచి స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్లు సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. మాలకొండయ్య అన్నారు. శుక్రవారం ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులతో శుక్రవారం మాట్లాడారు. ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు పి. బాలకోటయ్య, సుధాకర్, బి. సురేష్‌బాబు, కె మురళి, వై. ఆనందమోహన్, బల్లిపల్లి మాల్యాద్రి, కార్యదర్శి ఓంకారం, సభ్యులు జిలాని, మల్లిఖార్జున, నర్సయ్య పాల్గొన్నారు.

రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాలు పంపిణీ



జరుగుమల్లి నుంచి పాఠ్యపుస్తకాలను తరలిస్తున్న ఎండీఎం వాహనాలు

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను ఎండీఎం వాహనాల్లో శుక్రవారం సరఫరా చేసినట్లు ఎంఈఓ బి.నాగేంద్రవదన్ తెలిపారు. మండలంలోని 35 ప్రాథమిక, 2 ప్రాథమికోన్నత, 5 ఉన్నత, ఒక కస్తూరిబాయి పాఠశాలకు సంబంధించి 2,966 మంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు సరఫరా చేసినట్లు వివరించారు. ఎంఈఓ–2 డి.శ్రీనివాసరావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

నేడు గోదాదేవి కళ్యాణం

సింగరాయకొండ: పురాణ ప్రసిద్ధి చెందిన పాత సింగరాయకొండలోని వరాహలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో శనివారం గోదాదేవి జన్మదినం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈఓ పి.కృష్ణవేణి, ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ మాధవరావు ఓ ప్రటకనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు పంచామృత స్నపన కార్యక్రమం, సాయంత్రం 5 గంటలకు గోదాదేవి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

జరుగుమల్లి(సింగరాయకొండ): జరుగుమల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 23వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.జలజాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ బెల్లం నిర్మల అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశానికి ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ స్థాయి అధికారులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం



తెగిపడిన విద్యుత్ తీగ తగిలి మృతి చెందిన కుక్కలు

పీసీపల్లి: మండలంలోని తలకొండపాడు, పాలేటిపల్లి మధ్య పొలాల్లో బోర్లకు వేసిన 11 కేవీ విద్యుత్‌వైర్ తెగిపడగా సమయానికి ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. గాలికి విద్యుత్ తీగ తెగి పొలాల్లో పడిన సమయంలో అక్కడ ఎటువంటి జనసంచారం లేకపోవడంతో ఎవరికీ ప్రమాదం జరగలేదు. వైరును తగిలిన రెండు కుక్కలు అక్కడికక్కడే మృతి చెందాయి. విషయం విద్యుత్ శాఖాధికారులకు తెలియజేయగా మరమ్మతులు నిర్వహించారు.

డ్వాక్రా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



మాట్లాడుతున్న సీసీ అంజలీకుమారి

మద్దిపాడు: డ్వాక్రా మహిళలు ప్రభుత్వం అందించే చేయూతతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వైఎస్సార్ క్రాంతి పథం సీసీ ఎ.అంజలీకుమారి సూచించారు. స్థానిక పడమటి బజారులోని రాములవారి ఆలయం వద్ద శుక్రవారం వీఏఓలు, డ్వాక్రా మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్త్రీనిధి, సీఎంఎఫ్ఎంఈ, సీఏఎఫ్, ఉన్నతి ద్వారా రూ.20 వేల నుంచి రూ.10 లక్షల వరకు 37 శాతం సబ్సిడీపై రుణాలు పొందవచ్చన్నారు. డ్వాక్రా మహిళలు పాడిగేదెల యూనిట్లు, టెంట్‌హౌస్, ఫ్యాన్సీ, చిల్లర దుకాణాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికస్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు.

జగనన్న సురక్ష విజయవంతం

పామూరు: జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపన సాకారం కోసం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ, గ్రామ వలంటీర్ల వ్యవస్థతోనే జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, వైఎస్సార్ సీపీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్ అన్నారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నాలుగో సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులకు సంబంధించి 11 రకాల సర్టిఫికెట్లను వారు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు పలురకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. టీడీపీ, జనసేన నాయకులు ప్రజా సేవకులైన వలంటీర్లపై దుష్ప్రచారం చేయడం వారిని అవమానించడం హేయమైన చర్యఅన్నారు. ఈవోఆర్డీ వి. బ్రహ్మానందరెడ్డి, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల వెంకట సాయికిరణ్, సర్పంచ్ అల్లూరి రాగమ్మ, పార్టీ పట్టణ అధ్యక్షుడు సెంట్రింగ్ చాంద్ బాషా, ఎంపీటీసీలు షేక్ అబ్దుల్, యాటా రాఘవేంద్ర, షేక్ నాయబ్ రసూల్, ఇర్రి క్రిష్టారెడ్డి చల్లా సుబ్బారావు, ఓగూరి ఏడుకొండలు, జొన్నలగడ్డ గోవిందయ్య, షేక్.జిలాని, వీఆర్వో సరస్వతి పాల్గొన్నారు.

నేడు ఉలవపాడులో జగనన్న సురక్ష

ఉలవపాడు: మండల కేంద్రమైన ఉలవపాడులోని సచివాలయం 1 లో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీఓ చెంచమ్మ తెలిపారు. ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి హాజరవుతారని తెలిపారు.



అనంతవరంలో సర్టిఫికెట్ అందిస్తున్న అశోక్‌బాబు

నేడు జగనన్న సురక్ష గ్రామ సభ

వలేటివారిపాలెం: మండల కేంద్రమైన వలేటివారిపాలెం గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యాక్రమం శనివారం నిర్వహించనునట్లు ఎంపీడీఓ షేక్ రఫీక్ అహ్మద్ తెలిపారు. వలేటివారిపాలెంలో గ్రామ సురక్ష సభ ఎంపిడిఓ రఫీక్ అహ్మద్‌తో అధ్వర్యంలో ఉదయం 9 గంటలకు జరగనున్నట్లు తెలియజేశారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా 'సురక్ష'

టంగుటూరు: రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్ బాబు పేర్కొన్నారు. టంగుటూరు మండలంలోని ఆలకూరపాడు, అనంతవరం సచివాలయాల్లో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ.. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. గతంలో ఏ సర్టిఫికెట్లు పొందాలన్నా ప్రజలు రోజుల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ప్రస్తుతం సురక్ష కార్యక్రమం ద్వారా పేదలకు అవసరమైన సర్టిఫికెట్లు ఉచితంగా గ్రామాల్లోనే అందజేస్తున్నామన్నారు. అనంతవరంలో 905, ఆలకూరపాడులో 1150 మందికి సర్టిఫికెట్లు అందించారు. తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, డీటీ శ్రీనాథ్, ఈఓఆర్డీ నర్రా జగదీష్, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, జేసీఎస్ మండల కన్వీనర్ చింతపల్లి హరిబాబు, సర్పంచులు ఝాన్సీ, ఉప్పలపాటి శివ రామరాజు, ఎంపీటీసీలు కోటేశ్వరరావు, అనూష, లింగారెడ్డి సురేంద్రరెడ్డి, బ్రాహ్మణకాక వేణు తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగిన వారందరికీ సంక్షేమ పథకాలు

కనిగిరి రూరల్: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష పథకం అమలు చేస్తున్నాడని ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. చాకిరాల, తాళ్లూరు సచివాలయాల్లో శుక్రవారం మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన నవరత్నాల పథకాలను ప్రతి ఒక్కరికి అందజేయాలన్నారు. జెడ్పీటీసీ కస్తూరి రెడ్డి, తహసీల్దార్ యు. పుల్లారావు, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, కోప్షన్ సభ్యులు రహీం, మూలె మాలకొండారెడ్డి, మహేంద్రారెడ్డి, శ్రీ హరిరెడ్డి, సిద్దారెడ్డి, సర్పంచ్ ఎం. అరవిందా లూక, ఎంపీటీసీలు, ఈఓ ఆర్డీ అన్నమ్మ, ఏవో ఫ్రాన్సిస్ బాబు పాల్గొన్నారు.



పామూరులో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, సర్పంచ్, నాయకులు



కనిగిరి: మాట్లాడుతున్న ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి

సీఎం జగన్‌ను కలిసిన ఎమ్మెల్సీ తూమాటి



ముఖ్యమంత్రితో ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు

కందుకూరు: నేతన్న నేస్తం పథకం నిధుల విడుదల్లో భాగంగా శుక్రవారం వెంకటగిరి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కలిశారు. నియోజకవర్గానికి చెందిన పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ప్రతి జాబ్ కార్డుకి వేతనం రూ.270

వలేటివారిపాలెం: ప్రతి జాబ్‌కార్డు దారునికి రూ.270 వేతనం చెల్లిస్తామని ఏపీడీఓ సంజీవ్‌రావు అన్నారు. మండల కేంద్రమైన వలేటివారిపాలెం గ్రామంలోని వెంగన్న కుంట వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీడీఓ సంజీవ్‌రావు శుక్రవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ శుక్రవారం 195 మంది ఉపాధిహామీ కూలీలు పని చేస్తున్నారు. మండలం మొత్తం మీద ఎస్సీలు 80 శాతం, ఎస్టీలు 83 శాతం, వికలాంగులు 43 శాతం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. మిగిలిన 1000 మందికి కూడా ఆయా పంచాయతీల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లు గ్రామాల్లో తిరిగి వారిని గుర్తించి పనులకు వచ్చే చూసుకోవాలని సూచించారు. ఏపీఓ ఉమామహేష్, ఫీల్డ్ అసిస్టెంట్ దాసరి సింహాద్రి న్నారు.

తారు రోడ్డు నిర్మాణంతో హర్షం

గుడ్లూరు: మండల కేంద్రమైన గుడ్లూరు నుంచి అమ్మవారిపాలెం వరకు 10 కిలోమీటర్ల రహదారిని రూ.2.8 కోట్లతో తారురోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయి. గతంలో ఈ రహదారి గుంతలమయంగా ఉండటంతో వాహనాలపై రాకపోకలు కొనసాగించడానికి అడవిరాజుపాలెం, అమ్మవారిపాలెం తదితర గ్రామాల ప్రజలు గుడ్లూరు రావడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి కృషి ఫలితంగా రెండు నెలల క్రితం తారు రోడ్డు నిర్మాణానికి రూ.2.8 కోట్లు కేటాయించారు. పనులు పూర్తి కావడంతో వాహన రాకపోకలు సాగుతున్నాయి.



గుడ్లూరు నుంచి అమ్మవారిపాలెం వరకు రూ.2.8 కోట్లతో నిర్మించిన తారు రోడ్డు

మణిపూర్ ఘటన సిగ్గు చేటు

కందుకూరు: మణిపూర్‌లో ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. మాలకొండయ్య అన్నారు. శుక్రవారం రాత్రి పోస్టాఫీస్ సెంటర్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చుపెడుతూ దేశాన్ని మరో 100 ఏళ్ల వెనక్కి తీసుకెళుతోందని, మణిపూర్ మంటల్లో కాలిపోతుంటే మోదీ విదేశీపర్యటనలు చేశారని విమర్శించారు. దేశంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అరాచకమూకలు మైనార్టీ వర్గాలపై దాడులకు తెగబడుతున్నాయన్నారు. మణిపూర్ ఘటనపై పార్లమెంట్‌లో చర్చించేందుకు అవకాశం ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. నియోజకవర్గ కార్యదర్శి బి. సురేష్‌బాబు, సహాయ కార్యదర్శి పి బాలకోటయ్య, ఏఐటీయూసీ అధ్యక్షుడు కె. మురళీకృష్ణ, వై. ఆనందమోహన్, ఎస్.కె హుస్సేన్, దుర్గాప్రసాద్, జె. మణికంఠ, బి. మాల్యాద్రి, ఎన్. నర్సయ్య, బాల బ్రహ్మచారి పాల్గొన్నారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ



సీతారాంపురంలో మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న డిప్యూటీ ఈఓ



రాజుపాలెం పాఠశాలను పరిశీలిస్తున్న ఎంఈఓ ప్రసాదరావు

హనుమంతునిపాడు: మండలంలోని మూడు హైస్కూళ్లను మార్కాపురం డిప్యూటీ ఈఓ ఏ.చంద్రమౌళేశ్వరరావు శుక్రవారం తనిఖీ చేశారు. మహమ్మందాపురం, సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జగనన్న విద్యా కానుక కిట్లు అందరికీ అందించారా లేదని అడిగి తెలుసుకున్నారు. భోజనం రుచిగా అందించాలని ఏజెన్సీలకు సూచించారు.

ఎయిడెడ్ పాఠశాల తనిఖీ

వెంకటరెడ్డిపల్లిలోని ఎయిడెడ్ హైస్కూల్‌లోని వసతులు పరిశీలించారు. విద్యార్థుల హాజర్ శాతం, రోలు పెంచాలని పాఠశాల హెచ్‌ఎం ప్రసాదు, పాఠశాల యాజమాన్యానికి సూచించారు. ఎంఈఓలో జి.పెద్దిరాజు, ఎస్.రమణయ్య, హెచ్‌ఎంలు పద్మావతి, వై.శ్రీనివాసరావు ఉన్నారు.

ఉలవపాడు: మండల పరిధిలోని రాజుపాలెం ఎస్సీ కాలనీ, రామకృష్ణాపురం ఎస్టీ పాఠశాలలను ఎంఈఓ 1 ప్రసాదరావు శుక్రవారం పరిశీలించారు. చాకిచర్లలోని జీవీవీకే పాఠశాలను ఎంఈఓ 2 రమణయ్య పరిశీలించారు.

2వ రోజు వీఆర్‌ఏల నిరసన



నిరసన దీక్షలో పాల్గొన్న వీఆర్‌ఏలు

కందుకూరు: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన వీఆర్‌ఏల రిలే నిరాహార దీక్షలు వరుసగా శుక్రవారం 2వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు ఎస్‌ఏ గౌస్ మాట్లాడుతూ ప్రభుత్వం వీఆర్‌ఏల నాయకత్వాన్ని వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలన్నారు. వేతనం రూ. 21 వేలు చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి జి. రమేష్, జె. రత్నం, ఎస్.కె. కాలేషా, టి. సురేష్ పాల్గొన్నారు.

అనుమతి మేరకే పొగాకు పండించండి

కందుకూరు: బోర్డు అనుమతించిన మేరకు రైతులు పొగాకు సాగు చేయాలని పొగాకు బోర్డు మేనేజర్ (విస్తరణ) జి. దామోదర్ అన్నారు. శుక్రవారం కందుకూరులోని రెండో వేలం కేంద్రాన్ని సందర్శించారు. అధికంగా పొగాకు సాగు చేయడం వల్ల మార్కెట్ ప్రతికూల పరిస్థితులు ఎదురైతే రైతులు నష్టాలు చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఆర్‌ఎం ఎం. లక్ష్మణరావు, వేలం నిర్వహణాధికారి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పెరిగిన పొగాకు ధరలు

ఒక్క రోజు వ్యవధిలో ఏకంగా రూ. 11 వరకు పొగాకు ధర పెరుగుదల నమోదు కావడం గమనార్హం. రూ. 245గా ఉన్న ధర శుక్రవారం రూ. 254కు నమోదైంది. దీనిలో భాగంగా కందుకూరు–1వ వేలం కేంద్రంలో 882 బేళ్లు అమ్ముడుపోయాయి.

పొగాకు అత్యధిక ధర రూ.252

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రానికి శుక్రవారం ఎం.నిడమానూరు గ్రామానికి చెందిన రైతులు 1011 బేళ్లు తీసుకురాగా వాటిలో 991 కొనుగోలయ్యాయి. 20 పొగాకు బేళ్లను వ్యాపారులు తిరస్కరించారు. గరిష్ట ధర రూ.252, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.236.86 పలికింది. వేలంలో మొత్తం 36 మంది వ్యాపారులు పాల్గొన్నట్లు నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.

నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా పరిశీలించండి



ఓటర్ల పరిశీలన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్



సింగరాయకొండలో ఓటరు సర్వేను పరిశీలిస్తున్న నారదముని

హనుమంతునిపాడు: ఓట్ల జాబితా పరిశీలన కార్యక్రమం 29 పోలింగ్ బూత్‌ల పరిధిలో శుక్రవారం ప్రారంభమైయింది. తహసీల్దార్ ఎస్.హరిబాబు పెద్దగొల్లపల్లి, తిమ్మారెడ్డిపల్లిలో పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాను జాగ్రత్తగా పరిశీలించాలని, వివాహం చేసుకొని అత్తవారి ఇంటికి వెళ్లిన మహిళల ఓట్లు, మరణించిన వారి ఓట్లు, శాశ్వతంగా గ్రామం నుంచి వెళ్లిన వారి ఓట్లు పరిశీలించి అన్ని వివరాలు సేకరించాలని ఆదేశించారు.

ఓటర్ల సర్వే పరిశీలన

సింగరాయకొండ: ఓటరు జాబితాలో సవరణలకు సంబంధించి బీఎల్‌ఓలు తప్పనిసరిగా ఇంటింటి సర్వే నిర్వహించి ఎటువంటి అవకతవకలు లేకుండా చూడాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.నారదముని సూచించారు. మండల కేంద్రంలోని భైరాగిమాన్యం, కందుకూరు రోడ్డు ఏరియాలో ఇంటింటి ఓటరు సర్వేను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఆయన వెంట తహసీల్దార్ సీహెచ్ ఉష, ఆర్‌ఐ ప్రవీణ్, వీఆర్‌ఓ రాము ఉన్నారు.

■ జరుగుమల్లి మండల కేంద్రంలో ఓటరు సర్వేను నారదముని తనిఖీ చేశారు. సీనియర్ అసిస్టెంట్ మద్దులూరి రమణయ్య, బీఎల్‌ఓ రామ్మోహన్ పాల్గొన్నారు.



దాసిరెడ్డిపాలెంలో సర్వేను పరిశీలన చేస్తున్న తహసీల్దార్ నరసింగరావు

ఓటరు సర్వే పరిశీలన

కొండపి: స్థానిక పంచాయతీ పరిధిలోని దాసిరెడ్డిపాలెంలో ఓటరు సర్వేను తహసీల్దార్ టి.నరసింగరావు శుక్రవారం పరిశీలించారు. బీఎల్‌ఓలకు పలు సూచనలిచ్చారు. 2024 జనవరి ఒకటో తేదీకి 18 ఏళ్లు నిండే వారికి సైతం ఓటుహక్కు కల్పించాలని చెప్పారు. ఒకే డోర్ నంబరు మీద పదుల సంఖ్యలో ఉన్న ఓట్లను, నకిలీ ఓట్లను గుర్తించాలన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేశ్వర్లు

సీఎస్‌పురం (పీసీపల్లి): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎంపీపీ ముడమంచు వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం స్థానిక వైద్యశాలలో 108 సిబ్బంది, వైద్య సిబ్బంది, 104 సిబ్బందితో మాట్లాడారు. వర్షా కాలంలో ఎటువంటి సీజనల్ వ్యాధులు సోకకుండా సచివాలయ సిబ్బంది సమన్వయంతో మెరుగైన వైద్యసేవలందించాలని, పంచాయతీ సిబ్బంది గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడేలా చూడాలన్నారు.

నేన్రాను పోమా...!



కృష్ణను తల్లి రమాదేవికి అప్పగిస్తున్న పోలీసులు

సింగరాయకొండ: 'హైదరాబాద్‌కు వెళ్దాం పదా.. అక్కడే ఉండి చదువుకుందువు' అని తల్లిదండ్రులు చెప్పగా అది ఇష్టం లేని బాలుడు గురువారం ఇంటి నుంచి పరారయ్యాడు. చివరికి ఆ బాలుడిని పోలీసులు శుక్రవారం తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. వివరాలు.. స్థానిక భైరాగిమాన్యానికి చెందిన కుంచాల మాధవ, రమాదేవి హైదరాబాద్‌లో బేల్దారి పనిచేస్తూ జీవిస్తున్నారు. రమాదేవి కుమారుడు కృష్ణ మాత్రం అమ్మమ్మ రమణమ్మ దగ్గర ఉంటూ స్థానిక పాఠశాలలో మూడో తరగతి చదువుతున్నాడు. ఇటీవల సొంత ఊరికి వచ్చిన రమాదేవి హైదరాబాద్ వెళ్తూ కొడుకు కృష్ణను కూడా తనతో పాటు తీసుకెళ్లేందుకు ప్రయత్నించింది. అది ఇష్టం లేని ఆ బాలుడు గురువారం ఇంటి నుంచి పారిపోయాడు. ఎంత వెతికినా ప్రయోజనం లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఆర్టీసీ బస్టాండులో ఉన్న బాలుడిని అంగన్‌వాడీ టీచర్ సుజాత గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో కథ సుఖాంతమైంది. ఎస్సై టి.శ్రీరామ్, ఏఎస్సై షేక్ మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్ షేక్ షాకీర్, అంగన్‌వాడీ టీచర్ సుజాతకు బాలుడి తల్లి కృతజ్ఞతలు తెలిపింది.

రీసర్వేతో భూ సమస్యలు దూరం

లింగసముద్రం: వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా జరుగుతున్న రీసర్వేతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని ల్యాండ్స్ రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ టి.ప్రసాద్ తెలిపారు. శుక్రవారం అన్నెబోయిన పల్లెలో జరుగుతున్న రీసర్వే పరిశీలించారు. విశ్వనాథపురం, తూర్పురాజుపాలెం, తూనుగుంట, మాలకొండ్రాయునిపాలెం, అన్నెబోయినపల్లె గ్రామాల్లో రీసర్వే పూర్తయినట్లు విరించారు.



రీసర్వే నిర్వహిస్తున్న రెవెన్యూ అధికారులు

ఘనంగా చెన్నయ్య వర్ధంతి

కనిగిరి రూరల్: చిరస్మరణీయుడు డాక్టర్ కోమటిగుంట్ల చెన్నయ్య అని పలువురు వక్తలు అన్నారు. స్థానిక యోగా మందిరంలో శుక్రవారం మదర్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత కోమటిగుంట్ల చెన్నయ్య ప్రథమ వర్ధంతి వేడుకలను మదర్ థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్‌చైర్మన్ అబ్దుల్ గఫార్, సీపీఐ జిల్లా నాయకులు సయ్యద్ యాసీన్, డాక్టర్ గురుబ్రహ్మం, డాక్టర్ మర్రి ధనుంజయుడు, ఇస్కాన్ కేంద్ర కమిటీ సభ్యుడు గుత్తి శ్రీధర్ ప్రసంగించారు. ప్లేట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. గూడూరి అబ్రహం లింకన్, పీర్ల మస్తాన్‌వలి, సయ్యద్ నాయబ్ రసూల్, పసుపులేటి అరుణోధర్, వాగిచర్ల వెంకటేశ్వర్లు, చెరుకూరి నారాయణ, డాక్టర్ శేఖర్, కోటిరెడ్డి, గాయత్రి, నారాయణ, కోమటి గుంట్ల బాబు, పెద్దన్న, డి. చెంచులు, కంటు గురవయ్య, బొట్టు శ్రీను, న్యాయవాదులు ఎంబీ మోజెస్, నాగరాజు యాదవ్ పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు, స్టీల్ ప్లేట్లు పంపిణీ చేస్తున్న చైర్మన్ గఫార్, సీపీఐ నాయకులు యాసీన్

ఉలవపాడు ఎస్సైకు ప్రశంస పత్రం



ఉలవపాడు: స్థానిక ఎస్సై బాజిరెడ్డికి నేరపరిశోధనలో ప్రశంస పత్రాన్ని ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి శుక్రవారం అందించారు. జూన్ నెల 28న జరిగిన కిడ్నాప్ కేసులో ప్రతిభ చూపి ఆ వ్యక్తిని కాపాడడంతోపాటు నిందితులను వెంటనే పట్టుకున్నందుకు అభినందించారు.

భూసేకరణ వేగవంతం చేయాలి



అధికారులతో మాట్లాడుతున్న జేసీ శ్రీనివాసరావు

మద్దిపాడు: విజయవాడ- బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణానికి భూసేకరణ పనులు వేగవంతంగా నిర్వహించాలని జేసీ కె. శ్రీనివాసరావు శుక్రవారం అధికారులను ఆదేశించారు. మద్దిపాడులో సర్వే నంబరు 990లో కొందరు భూమి కొనుగోలు చేశారని విచారణ నిమిత్తంగా మద్దిపాడు తహసీల్దార్ కార్యాలయం వచ్చినట్లు తెలిపారు. నిర్మాపురం, గంజిపాలెం గ్రామాల్లో భూ సర్వే జరుగుతోందని వల్లాయపాలెం గ్రామంలో సాంకేతిక లోపం కారణంగా సర్వే నిలిచిందన్నారు. రికార్డులు పరిశీలించిన అనంతరం సర్వే పూర్తి చేస్తామన్నారు. మద్దిపాడు రెవెన్యూ పరిధిలో సర్వే నెంబరు 990లో 329.27 ఎకరాల భూమి ఉందని ఈ భూమిని కొందరు కొనుగోలు చేశారని తమకు పట్టాదారు పాస్‌పుస్తకాలు కావాలంటూ అర్జీ పెట్టుకున్నారన్నారు. సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. బీఎల్‌ఓలు.. మరణించినవారు, డబుల్ ఎంట్రీల పేర్లు గుర్తించి తొలగించాలన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన వారిని, ట్రాన్స్ జండర్లను గుర్తించాలని ఆదేశించారు. సంచార జాతుల వారికి ఆధార్ లేకున్నా నమోదు చేయాలన్నారు. ప్రతి ఇంట్లో సర్వే, ఫొటో, పేర్లు మార్పుచేర్పులు చేయాలన్నారు. ముందుగా జేసీ శ్రీనివాసరావు ఆర్డీఓ అజయ్‌కుమార్‌లను ఎంపీపీ వాకా వెంకటరెడ్డి బొకేలు ఇచ్చి శాలువాలతో ఘనంగా సత్కరించారు. తహసీల్దార్ కృష్ణారావు, ఎంపీపీ వాకా వెంకటరెడ్డి ఉన్నారు.